R.No.M.3152 Estd. 1930

# జమీన్ రైతు

ZAMIN RYOT
NELLORE.

| సంపుటం 15 సంచిక 17 | శుక్రవారం 7-4-44 నెల్లూరు. | వెల 0-1-6. |
|---|---|---|


★ చంద్రవంశ రాజులచే
★ పరిపాలింపబడు

# మణిపూర్ సంస్థానం

— కె. యల్. సింహా.

త్రూర్పున బర్మా సరిహద్దుగాగల భారతస్వదేశ సంస్థానాల రెంటిలో మణిపూర్ సంస్థానం ఒకటి. రెండవది త్రిపురా సంస్థానం. నేతు జపాను దండయాత్రతో - యీ మణిపూర్ సంస్థానం భారతదేశ పుదృష్టినేగాక, ప్రపంచమంతటి దృష్టిని ఆకర్షించింది.

## జనసంఖ్య.

అస్సాంరాష్ట్ర తూర్పు కొనవవుండే మణిపూర్ స్వదేశ సంస్థానం. దీనివైశాల్యం 8038 చదరపుమైళ్లు. 1931 జనాభాలెక్కల ప్రకారం దీని జనసంఖ్య 4,45,606. ఇపుడు దీనిజనసంఖ్య సుమారు 550 వేలు వుంటుంది.

భారతదేశంలోని స్వదేశ సంస్థానా (చిన్నవి పెద్దవి అన్నీగలసి) లన్నింటిమొత్తం వైశాల్యం 7,12,508 చదరపుమైళ్లు. వాటన్నింటిమొత్తం జనసంఖ్య 9,29,73,000, (1931 లెక్కల ప్రకారం) స్వదేశ సంస్థానాల వైశాల్యంలో దీని వైశాల్యం 82½ వ వంతు. వాటిమొత్తం జనసంఖ్యలో దీని జనాభా 208 వ వంతు.

సంస్థాన జనసంఖ్యలో నూటికి 58 మంది హిందువులు 35 గురు కొండజాతులువారు. శేషా మిగతా 7 గురు మాత్రమే అన్యమతస్థులు.

## ఆదాయం.

ఈ సంస్థానపు ఆదాయం (1939-40 లెక్కల ప్రకారం) 11 లక్షల 88 వేల 815 రూపాయిలు. ఇందు భూమిశిస్తు రూపేణా 5 లక్షల 40 వేల 952 రూపాయిలు, అంటే సుమారు సగం ఆదాయం భూమిశిస్తులవల్లనన్నమాట.

## రమ్యమైనలోయ.

ఈ సంస్థానమంతా సుందరమైన అరణ్యమయం. కొండలకు మణిపూర్ పుట్టినిల్లు. ప్రసిద్ధి చెందిన విలువిద్యాకారులుండే నాగాకొండలు ఈ సంస్థానముకు తూర్పు సరిహద్దు గోడలాగా వుంటుంది. చుట్టూకొండలచే పరివృతమై 50 మైళ్లు పొడవు, 20 మైళ్లు వెడల్పుగల లోయ ఒకటి వుంది సంస్థానంలో

## రాజవంశం

సంస్థానాధీశులు చంద్రవంశ రాజులు. వారి ఇష్టదైవం శ్రీ గోవిందుడు.

18 వ శతాబ్దంలో - అప్పటి రాజ వామెబోర్ మారిక్ నాజక్ హయాంలో ఈసంస్థానాధీశులు హిందూమతం స్వీకరించారు. ఆయన హయాంలో బర్మాపై దండయాత్రలు ఎన్నోజరిగాయి. కాని బర్మీయులు ప్రతిసారి సంస్థాన సేనలను త్రిప్పికొట్టానే వచ్చారు. బర్మాతో కయ్యంపెట్టుకున్న దాని ఫలితంగా, మొట్టమొదటి సారిగా బ్రిటిష్ వారితో 1762 లో యీ సంస్థానాధీశులు సంధిచేసుకున్నారు.

## స్వాతంత్ర్య రాజ్యం

బ్రిటిష్‌వారు బర్మా ఆక్రమణపై ఎన్నోయుద్ధాలు జరిపారు. బర్మీయులు మొదటి బర్మా యుద్ధకాలంలో తిరిగి మరొకసారి 19 వ శతాబ్దం మొదటి భాగంలో మణిపూర్‌పై దాడిచేశారు. అప్పుడు మణిపూర్ సంస్థానాధీశులు బ్రిటిష్‌వారికి మిత్రులు. మొదటి బర్మా యుద్ధానంతరం 1826 లో సంధి కుదిరింది. దాని ప్రకారం మణిపూర్ స్వతంత్ర రాజ్యంగా గుర్తింపబడింది.

## బ్రిటిష్ జోక్యం

1891 లో బ్రిటిష్‌వారు తమకు అనుకూలుడగు కులచంద్ర సింగును సింహాసనం యెక్కించాలని ప్రయత్నంచేశారు. (నేటి రాజు ఈయన వంశజులే) ఆసందర్భంలో పెద్ద విప్లవం చెలరేగింది. క్వింటన్ అను బ్రిటిష్ చీఫ్‌కమీషనరు, అతనితో పాటు మరి అయిదుగురు బ్రిటిష్ అధికారులు హత్యగావింపబడ్డారు. తిరుగుబాటును అణచివేసిన పిమ్మట ప్రతీకార చిహ్నంగా సంస్థానమంతటిని స్వాధీనపరచుకున్నట్లు బ్రిటిషువారు ప్రకటించారు. కానీ దయార్ద్ర హృదయులై తిరిగి సంస్థానాధిపతికే పరిపాలన వప్పగించారు. కానీ తమ సంరక్షకత్వము నంగీకరించినట్లు సూచింపులకై యేటేటా సంస్థానాధిపతి 50 వేల రూపాయిలు కప్పం చెల్లించాలని, అస్సాం రైఫుల్స్ అని పేరుగల ఒక బెటాలియను సైన్యాన్ని పోషించాలని, సంస్థానంలోని మిలిటరీ ప్రాధాన్యంగల మణిపూర్ రస్తాను పోషించాలని షరతులు విధించారు.

## చూడసింగు హయాం

అప్పటిరాజు సూర్ చూడసింగుకు మైనరు తీరనందున, ఆయన తరపున బ్రిటిషు పొలిటికల్ ఏజంటు 1891 నుండి 1907 వరకు పరిపాలన సాగించి, 1908 లో చూడసింగును సింహాసనమెక్కించారు.

గత యుద్ధకాలంలో ఆయనచేసిన సహాయము సేవలకు ప్రతిఫలంగా, వంశపారం పర్యంగా 'మహారాజ' బిరుదము నొసంగారు. అంతేగాదు 1917 లో C. B. E. అని, 1934 నూతన సంవత్సర బిరుదావళిలో K. C. S. I. అని బిరుదావళి నొసంగారు. రాజ గౌరవ చిహ్నంగా 11 తుపాకులు ప్రేల్చబడతాయి.

## పరిపాలన

ఈ మహారాజుకు ఒక దర్బారువుంది. సాధారణంగా దాని అధ్యక్షుడు ఐ. సి. యస్ ఉద్యోగి. ఆయనగాక మరి అర్గురు సభ్యులు, పరిపాలనా నిర్వహణంలో మహారాజుకు అండగ వుంటారు. ఈ సభ్యులు సంస్థాన నివాసులుగా మాత్రం వుంటారు.

మణిపూర్ ముఖ్యపట్టణం ఇంఫాల్. ఇపుడు దీన్ని పట్టుకోవాలనే జపాను బయలుదేరింది.

## సంస్కారణలు

చూడసింగు సింహాసనం యెక్కిన పిమ్మట ఇంఫాల్‌ను నవనాగరిక నగరంగాచేశారు. కొత్త సంస్కారణలు అమలులోకి వచ్చాయి. 1913 లో ఇంఫాల్‌కు మంచి నీటి కొళాయిలు అమర్చారు. 1910 లోనే సంస్థాన వతుపైద్యశాల నేర్పరిచారు. 1913 లో పోలీసు, న్యాయశాఖలు నిర్మించారు. 1930 లో ఇంఫాల్‌కు ఒకహైడ్రో - ఎలెక్ట్రిక్ స్కీముగూడ పూర్తిచేశారు, సంస్థానేతర ప్రాంతాలలో విద్యనేర్చుకొను సంస్థాన విద్యార్థులకు స్కాలర్ షిప్పులుయిచ్చి ప్రోత్సాహమిస్తున్నారు.

## కూకి తిరుగుబాటు

చూడసింగు హయాంలోనే 1917-19 లో కూకి తిరుగుబాటు అని పేరందిన ఒక తిరుగుబాటు జరిగింది. ఈ తిరుగుబాటు అనంతరం 1920 లో సంస్థానం చెల్లించవలసిన కప్పము 50 వేల నుంచి 6 వేలకు తగ్గింది. మిగత 45 వేల రూ. కొండజాతుల అభ్యుదయానికి వెచ్చించాలని ఆజ్ఞాపించారు. కప్పంలోని యీ కమీషను 1939 వరకు అమలులోవుండి 1939-40 లో తిరిగి మామూలు రేటుకు పెంచారు.

## నాట్యకళకు పుట్టిల్లు

ఈసంస్థాన ప్రజల ముఖ్యవృత్తి వ్యవసాయం. వరి ప్రధానమైన పంట.

మణిపూర్ నాట్యకళకు పేరుగాంచింది. మణిపూర్ నాట్యము భారత నాట్యరంగంలో ఒక ప్రధానాంగం. పాశ్చాత్యదేశాలలోగూడ 'మణిపూర్ డాన్సు' అంటే జనం ఎగబడతారు.

## మూటో పెళ్లాం కావాలట!

నేటి రాజపేరు బుద్ధ చంద్రసింగు. ఈయన జననం 1908 లో. రాయపూరు, అజ్మీరుల రాజకుమార కాలేజీల్లో విద్యాభ్యాసంచేసి, 1941 సవంబరు 6 తేదీన తండ్రి మరణించటం సింహాసనమధిష్ఠించారు. జమీందారులు, మహారాజులు అనే "హాబీ" ఆటలో ఇతనికీమంచి ప్రావీణ్యంవుంది.

ఈయనకు యిద్దరు పెళ్లాలున్నారు. శనిగ్రహానికి శాంతి జరిపించుకోవటానికి మూడోపెళ్లి చేసుకోవాలని రాజగురువు హితబోధ చేశాడట. అని పుకార్లువున్నాయి. ఇంఫాల్‌మీదికే జపానువాళ్లు వస్తున్న యీ సమయంలో మూడోపెళ్లికు మూడుముళ్లు వేయాలని ఆలోచిస్తున్నాడీ రాజు.

"నావ్రతలను వాయిదావేసి శ్రీ గోవిందుని విధిని కష్టకాలంలో వారిపోయాననే అపకీర్తి నేనుపొందను. నేను యిక్కడే (ఇంఫాల్) వుండి నా ప్రజలకు శాయశక్తుల సేవచేస్తాను" అని ఇటీవలనే తన దృఢసంకల్పాన్ని బహిర్గతపరచారు.

ఇంఫాల్ మిత్రసేనా శిబిరంగూడ. దీనిమీద రెండు సంవత్సరాలక్రితమే జపాను బాంబులు వేసింది. ఆ విమానదాడి కాలంలో పదెంటికొట్టు (రహదారి పేట)లేకుండా మొహరుతో వ్యాయామం చేస్తున్న యీరాజుకు మిలటరీ అధికారులు పిలచి నిన్నప్పటినుండి రహదారిపేట దగ్గర వుండకుండు న్నారు.

---

## విద్యార్థుల మొర.

# మా జాగ్రఫీ పేపరు!

పల్లెకు వసిగలలో భూగోళశాస్త్రం ప్రశ్నాపత్రం మా మహాశయుని చేతినుండి వచ్చింపోగాని ప్రశ్నాపత్రం చదువుకోటానికిమాత్రమే (కఠినం) 20 నిముషాలు పట్టింది. ఇందు 8 పేజీల ప్రశ్నలతోగూడిన ఆ ప్రశ్నాపత్రంలో 906 పదాలున్నాయి. అన్ని ప్రశ్నలు చదువుకోటానికే పట్టు 20 నిముషాలు పోతే, అంతపెద్ద ప్రశ్నాపత్రముకు జవాబులువ్రాయటానికి యింకెంత కాలంపడుతుందో వూహించండి! 40 నిముషాలలో అన్ని అన్నట్లు పూర్తిచెయ్యాలని పరీక్షకుని భావం. కాని అది మానవమాత్రులకు సాధ్యం కానిపని. అందువల్లనే చాలామంది విద్యార్థులు, అన్ని ప్రాంతాలలోనూ, చాలా ప్రశ్నలకు జవాబులు వ్రాయటానికి టైము చాలక వదలి వేయవలసివచ్చింది. 1½ గంట టైము వున్నట్లయితే బాగుండేది. లేదా ప్రశ్నల సంఖ్య తగ్గించియున్నట్లయినా బాగుండెడిది. అట్లుచేయక, యీ విధంగా విద్యార్థులను పరీక్షించటం ఎక్కువమంది విద్యార్థులను తప్పించాలనే దృఢసంకల్పంతోనై యుండవలెనని యూనివర్సిటీలోని అందరు విద్యార్థుల అభిప్రాయం.

—యస్. శ్రీరామమూర్తి.

## ఆంధ్రరాష్ట్ర

# విద్యార్థి యువజన కాంగ్రెస్

[illegible] సమావేశము.

మే 3 వ తారీఖున బెజవాడలో జరుపబడును.

ఆంధ్రరాష్ట్రంలోని విద్యార్థి కాంగ్రెస్, యువక కాంగ్రెస్, సర్వసభ్య సమావేశం 3-5-44 తేదీన బెజవాడలో జరుగును.

విద్యార్థి కాంగ్రెస్ యువక కాంగ్రెస్‌ సభ్యులేగాక, ఈసంస్థలందు అభిమానము వున్నవారున్న దేశాభిమానులగు విద్యార్థులు, యువకులుగూడ ఈ సమావేశమునకు హాజరవ కోరుచున్నాను.

ఈ దిగువ విషయముల గురించి ఈ సమావేశమందు చర్చింపబడును:—

1. విద్యార్థి కాంగ్రెస్, యువక కాంగ్రెస్ ప్రణాళికలు.
2. రాబోవు నెలలకు కార్యక్రమం.
3. అధ్యయన శిబిరములవిషయం. (Study Camps)

కే. యస్. నరసింహారావు,
సమావేశకర్త (గుంటూరు).

---

నెల్లూరు వినాయకలో 8-వ వారం

# కృష్ణప్రేమ

☞ సోమవారం మాత్రం ఆట వుండదు.

Distributors: FAMOUS FILMS CIRCUIT,
Head Office: NELLORE
Branches: Bezwada, Bangalore, Gadag.

## నెల్లూరు రైళ్ల రాకపోకలు

ఉత్తరాది పోయేబండ్లు.

| నెం. | | | గ. ని. |
|---|---|---|---|
| 1. | కలకత్తా మెయిలు | రాత్రి | 10—21 |
| 3. | ఎక్స్‌ప్రెస్ | ఉద | 11—44 |
| 9. | పూరి ప్యాసింజరు | రాత్రి | 12—11 |
| 31. | వాల్తేరు ప్యాసింజరు | సా॥ | 1—4 |
| | మద్రాసువైపు: | | |
| 2. | కలకత్తా మెయిలు | వేకువ | 4—47 |
| 4. | ఎక్స్‌ప్రెస్ | సా॥ | 3—10 |
| 10. | ప్యాసింజరు | మధ్యా | 12—42 |
| 32. | ప్యాసింజరు | వేకువ | 4—57 |

జమీన్ రైతు
7—4—44

## జిన్నా చెలగాటం

ప్రతిరోజులు పంజాబ్‌లో మకాంవేసి మంత్రివర్గం పేరు మార్పించాలని ప్రయత్నించాడు జనాబ్ జిన్నా!

వైస్రాయినోటి వెంట 'ఐక్య భారతదేశం' అనుమాట రావటంతో జిన్నా మండిపోయాడు. పాకిస్థానుకు గోర్డరి పెట్టుపెట్టిన వేవెల్‌కు గుణపాఠం నేర్పాలని పట్టుబట్టి పంజాబ్‌లో మకాం వేశాడు.

"పాకిస్థానుకు పుట్టిల్లగు" పంజాబ్ మంత్రివర్గమునుగూడ ముస్లింలీగ్ ముద్ర తగిలించాలని విశ్వప్రయత్నం చేస్తున్నాడు.

ప్రజలదృష్టి నాకర్షించాలను తలపుతో ప్రస్తుత మంత్రివర్గములో పలుకుబడిగల బృందమగు యూనియనిస్టుపార్టీని జమీందారులపార్టీ యని నిందిస్తూ, లీగ్ సభ్యులు యూనియనిస్టు పార్టీకి లొంగియుండ నవసరంలేదని, 'లీగ్ కొయలిషన్‌మంత్రివర్గం" అని పేరు మార్పించుటకు కృషిచేయాలని హెచ్చరించాడు.

తమాషా యేమంటే-మంత్రి మండలిలో మార్పులేకపోయినా పేరుమార్చుకుంటే చాలు నంటున్నాడు!

పేరు మారినంత మాత్రమున తత్వము మారుతుందా?

ఇదంతచూడగా పంజాబ్ మంత్రివర్గమును గూడ లీగ్ ముద్రతగిలించి, రాష్ట్రీయమంత్రివర్గాలన్నీ లీగ్ ఆశయాలను బలపరుస్తున్నా యని-అంటే ప్రజాభిప్రాయమంతా పాకిస్థాన్‌కు సుముఖంగానే వుందని - బొకాయించుకోవటానికి చూస్తున్నాడనిపిస్తుంది.


కానీ ప్రస్తుతమున్న సరిహద్దు రాష్ట్రపు లీగ్ మంత్రివర్గ బండారాన్ని మాజీ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సిరాజ్ ఖాదా బయట పెట్టాడు.

"పఠానులు భారతదేశ విభజనను వాంఛించర"ని స్పష్టపరుస్తూ "వారు జాతీయస్వాతంత్ర్య సాధన ఆశయదీక్షుల"ని ప్రకటించాడు.

ఇప్పటికైనా జిన్నాలో జ్ఞానోదయం కల్గింప లేదన్నమాట!

ఒక పంజాబు దేశముకే ప్రమాదంవచ్చి, వేరొకటి జాతీయనాయకులు యింకా జైళ్లలోనే మ్రగ్గుతూండ, పాకిస్థాన్ నినాదంచేసి చెలగాటం ఆడుతున్నా, దేశస్వాతంత్ర్యంసాధించుటకు తనసమీప తనకోర్కె యేమిటో బయట పెట్టి, పరిష్కరించుకోవటం మంచిది.

అంతేగాని, ఇప్పటి మంత్రివర్గాలకు లీగ్ ముద్ర వేసినంత మాత్రాన పాకిస్థానవస్తుందా? పాకిస్థాన్ యేర్పరచి దేశాన్ని ముక్కలుజేసి బలహీనపరచి, బలహీనపడేదానికంటే ముస్లిందుదేశ స్వాతంత్ర్య సాధనకు కాంగ్రెసుతో చేయి కలుపుట అవసరమని జిన్నా యెంత త్వరలో గుర్తించిన అంత మంచిదని మనవి.




### రేషనింగు

రేషన్‌కార్డులు తయారౌతున్నవి. ఆపై 20 తేది ప్రాంతానికి యిళ్లల్లో చూరవచ్చును. రేషనింగు యిప్పుడు ఆరుగడచి, వాయిదాపడ్డదనీపుంటే పుకార్ సర్వాబద్ధము. పెండ్లికి 30 మందికి, చచ్చినాలకు 4 గురికి మాత్రం భోజనానికి, అవకాశంయిస్తారట.

### అధికారవర్గం

గూడూరు సబ్‌కలెక్టరు జోన్సుగార్ని మద్రాసుకు మార్చి, వీరిస్థానే పి. వి. నరసింహచారిగార్ని వేయుమించిరి. జోన్సుగారి పాలనను మా కలం పొగడింది లేదు; పొగడదు—

నెల్లూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ వి. పట్టాభిరామయ్యగారిని రాయవేలూరుకు మార్చి వీరికి బదులు జి. నాగిరెడ్డిగారిని నెల్లూరు ప్రధానమున్సబ్‌గా వేసిరి. రెడ్డిగారు 6 తేదీ చార్జి తీసుకున్నారు గూడ. పట్టాభి రామయ్యగారి కోర్టు సంగతి నెల్లూరు సాంగత్యము సౌమ్యంగానే నడిచింది.

గూడూరు యుద్ధ ధాన్య కథ:—తహశీల్‌దారు, రి. యిన్‌స్పెక్టర్ల మూలకంతో యుద్ధధాన్య విషయములో కలిగిన అలజడంతా సమ్మె అణగిపోయింది. తహశీల్‌దారును మార్చి అపోహలకు అవకాశం లేకుండాజేసిన కలెక్టరువారి చర్యకు మా నమస్కారాలు.

### మైపాడు బస్

బస్ రేట్లు మైలు 1 కి 0-0-6 వంతున తగ్గించబడినది. కాని మైపాడు బస్‌వారు 5 తేది సాయంత్రంవరకు తగ్గించలేదని, హెచ్చు చార్జి తీసుకొని గూడ టిక్కెట్టు యివ్వలేదని కొత్తవాళం కష్టం శంకరయ్య వగయిరాలు కంప్లెంటు చేస్తున్నారు. ఉదయగిరిరేటుగూడ తగ్గించలేదట. పోలీసు చెయ్యి వేసుకోవాలె.

### కాలేజి కమిటీ ఎన్నిక

పాత విద్యార్థి సంఘ సభ్యత్వ రుసుం రు 5 లు చేశామని, ఏప్రెలు 30 లోగా చెల్లించ ఓటర్లు కావలెనని కమిటీ సెక్రటరీ ప్రకటిస్తున్నారు.

రుసుం హెచ్చని మా రిమార్కు.

### ఊరగాయలో పురుగులు

ఊరగాయల్లో ప్రతిచోటా పురుగులుపుట్టి చెడిపోతున్నావని చాలామంది చెప్పుతున్నారు. ఇదేదిప్పటిలో దోషంగా వుంటుందేమో శాస్త్రజ్ఞులు నిర్ణయించి దీనికి విరుగుడు చెప్పగలరా!

### తీట

ఇది మద్రాసులో ప్రబలంగావుండినదట. ప్రయాణసౌకర్యం లేకపోయినా ఎట్లా వచ్చిందో నెల్లూరంతా ప్రాకిపోయింది. ఆడమొగభేదం లేకుండా, సిగ్గుయెగ్గు లేకుండా గోకడం విపరీతమైంది. ఈ మెకు ఆహుతి పేరి సిక్కుట. కట్టెపుల్లకు-పరమైన యీ దినాల్లో యీ దేవతకు వేడిపిల్లెట్లా సప్లయి చెయ్యాలనే తెలిసిందిగాదు. తిన్నంగా యీ తీట దేవత తహసిల్‌దారింట్లో ప్రవేశిస్తే కట్టె బొగ్గు సప్లయి దక్కగా జరుగవచ్చునేమో?

### కట్టె-బొగ్గు

ఈ రెంటికీ ప్రజలుపడే బాధవర్ణనాతీతం. దిన దినం హెచ్చుతున్నదేగాని తగ్గడంలేదు. కట్టెల కంట్రోలు దర్శనమే దుర్లభమైంది. ఎప్పుడో తహశీల్‌దారు కుంభాభిషేకం చేయిస్తారట. ఆ ముహూర్తం యీ జన్మలో కనిపించలేదు. చాలా మంది అవస్థలపాలౌతున్నారు.

### ఉలవలు

బజారులోవున్న 1040 బస్తాల ఉలవలను తహశీల్‌దారు రిక్విజిషను చేశాడు. 10 రోజులైనా ఇంతవరకు అమ్మకానికి సిద్ధంకాలేదు. కో ఆపరేటివ్ స్టోరువారికి చిన్న 600 బస్తాలుయిస్తారని తెలిసింది. వారు దినానికి 8 బస్తాలకుపైన అమ్మరాదనీ, మనిషికి 0-8-0 లకు మించి విక్రయించరాదనీ, రు 1 కి 6¾ సేరు వంతున విక్రయించవలెననీ ఉత్తర్వు చేశారు.

### గోధుమలు

ఇవి చెన్నపట్నంలో పెట్టుకొని నేటికి అంగళ్లలో సరుకున్నది. గోధుమలు పాతవి 96 బస్తాలు, కొత్తవి 240 బస్తాలు ఉన్నవి. కాని విక్రయించటంలేదు. కారణమేమంటే? చిల్లర అంగళ్లవాళ్లకు గిట్టుబాటు కావనంలేదట. కావున తమకు లాభం మిగిలేట్లు ధర నిర్ణయించమని డిస్ట్రిక్టు కలెక్టరుకు చిల్లర దుకాణదారులు అర్జీపెట్టారట. అక్కడి యింతవరకు ధర నిర్ణయించలేదు. అకారణంగా విక్రయం నిల్చిపోయింది. పోనీ చిల్లర అంగళ్ల సంగతి పోనీ కో ఆపరేటివ్ స్టోరుకున్నా యిచ్చి అమ్మించవచ్చుగదా: వారికిగూడ తహశీల్‌దారు అనుమతివ్వలేదు. కో ఆపరేటివ్ స్టోరువారు లాభంమిగిల్చమని కోరనప్పుడు ధర నిర్ణయించే లోపంచేత ద్వారానన్నా ఎందుకు అమ్మించకూడదు? తక్కినవారిగతి ఎట్లున్నా మధుమేహరోగులు చచ్చిపోతున్నారయ్యా తహశీల్‌దారు వర్యా!

### కస్తూరిబా నిధి

అంటీన్ కేఫ్ కంటి రామయ్యారు కృషిచేసి ట్రంకు రోడ్డు హోటల్ వక్కన్లవద్ద కస్తూరిబా జాతీయ స్మారకనిధికి రు 61 లు వసూలుచేసి, ఇండియన్ ఎక్స్‌ప్రెసుకు పంపాడు. ఇట్లాగా అన్నిప్రాంతాలలోను యెక్కడికక్కడే వసూలు చేయుటానికి బాధ్యతగలవారు పూనుకోవాలి. నిధివసూళ్ళకు రాష్ట్రసంఘం ఒకటి యేర్పడినట్లు తెలుస్తున్నది. అందులో కొండా వెంకటప్పయ్యపంతులుగారు, కాశేశ్వరరావు గోపాలరెడ్డి, బులుసు సాంబమూర్తి, వెంకటగిరి రాజా, దుంపూరు వెంకటరెడ్డిప్రభృతులు సభ్యులట. అన్ని జిల్లాలలోనూ జిల్లా సంఘాలు ఏర్పడి, చురుకుగా పనిచేయడం అవసరం. బాపూజీపట్ల భక్తి ప్రదర్శనకు యింతకన్నా మరొక అవకాశం దొరకదు. వెనుకటివలెనే, యీసారిగూడ ఆంధ్రరాష్ట్రం ముందంజ వేయాలని మా మనవి.

### నరసింహ కొండ-ఖూనీ

నెల్లూరు తా॥ నరసింహపురం పంచాయితీఫారెస్టు రిజర్వులో మార్చి 29 తేదీన ఒక మనుష్యుని అస్థిపంజరం కనిపించింది. అది నరసింహపురం మంగలి ఇల్లరికం అల్లుడిదిగా నిర్ధారణయింది. దర్యాప్తు చేయగా చచ్చిపోయిన వాని భార్య ఆ గ్రామంలోనే ఒక పెద్దమనిషితో సంబంధ ఫలితంగా యీ హత్య జరిగిందనీ భూమరు.

ఈ సందర్భంలో ఆ గ్రామ మునసబు పోదురు వేమిరెడ్డి సుబ్బారెడ్డిని, నల్లపోను నర్సయ్య అను ఆ గ్రామమాదిగకులస్థుని, మునగల్లు గ్రామమాదిగ కులస్థుడు చేవెల్ల వెంకటస్వామిని అరెస్టుచేసినారు. ఇంకా పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

### యల్లంటి యక్షిక్యూషన్

దేవస్థానంవారు 4 యకరాలమాగాణిభూమియొక్క స్వాధీనత విషయంలో పొందిన సివిల్ డిక్రీ అమలు జరుపుటకై ఎగ్జిక్యూషన్ అర్డరులతోసహా 23 తేదీన ధర్మకర్తగారు మంది మార్బలంతోను, పోలీసుసహాయంతోను ఆ యర్రమయ్యారు మార్చి 22 తేదీన. వీరువెళ్లె సరికే కొంతపైరు కోసివేయబడిందట. కొందరు ఎగ్జిక్యూషన్ అమలు జరగటానికి వీలులేదు అని పట్టుపట్టారట. అందువల్ల అడ్డువచ్చినవార్ని అరెస్టుచేశారట. 25 తేదీన నెల్లూరు సర్కిల్ యినస్పెక్టరుగారు స్వయంగావెళ్లి, వాళ్లను విడిపించారు.

ఈ విషయంలో మాకుతెలిసిన వార్తయేమిటంటే. ధర్మకర్తగారు 4 యకరాల భూమి విషయంలో మాత్రమే ఎగ్జిక్యూషన్ అమలు జరుపుకోవలసింది పోయి, మిగతా పైరులు (హరిజనులు) సాగుచేసే దేవస్థానం యీనాం భూముల పైరులమీదకుగూడ వెళ్లారని, అందువల్లనేవారు అడ్డువచ్చారని—వారు అట్లాగా పిటీషన్ పెట్టుకుంటామని మొరపెట్టుకున్న ఆ గ్రామ దావరి అనే రైతులో వుండి అధికారులు విడిపించలేదని, చివరకు సర్కిల్ యినస్పెక్టరుగారు 25 తేదీ అక్కడకువెళ్లి విడిపించేదాకా గతిలేకపోయిందని....

### రు 1000 జేబు దొంగతనం

5 తేదీ సాయంత్రం సుమారు 4 గంటలకు బొమ్మాళు వెంకటరామసుబ్బయ్యశెట్టిగారు వెయ్యి రూపాయలు (మూడు వందరూపాయల నోట్లు) పెట్టె చొక్కా జేబులో పెట్టుకొని, కిన్నెరఆస్పత్రి వద్ద ఎవరో చదివోయి దుర్భలవక్కాలు మొట్టుకుంటే, పరామర్శించుదామని వెళ్ళినప్పుడు జేబు దొంగ అనే పెద్దమనిషి శెట్టిగారి జేబులోని వెయ్యి రూపాయలను పరామర్శచేశాడు.

### సంఘస్థాపనలు.

నెల్లూరు ఎలక్ట్రిసిటీ కమ్యూనిస్టుపార్టీ సంఘమును స్థాపించుటకు 9-4-44 సాం 5 గం॥ పురమందిరాన సభ విద్యుచ్ఛక్తి వాడుకోమహాశయులు రావలసిందని-

నెల్లూరు వాణిజ్యసంఘ (Chamber of Commerse) స్థాపనకు అదేతేది, అదేపోట 6-30 గంకు సభ వర్తక ప్రముఖులెల్లరు దయచేయ కా. దా. నాథంగార్లు పిలుస్తున్నారు.

### టవున్ ఆహారకమిటీ

టవునులో ఆహారకమిటీ అనేదాన్ని కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటుచేసిందట. దానిలో జిల్లా కాంగ్రెసు కార్యదర్శి, టవున్ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ జిల్లాబోర్డు అధ్యక్షులుమున్నగువారి సంతకాలున్నవి. కమిటీ అవసరమే. సేవా అవసరమే! కాంగ్రెసు మీద దుమ్మెత్తిపోసే పార్టీతో వీరు చేతులెట్లు కలిపి పనిచేస్తారో చిత్రంగావుంది. ఇదంతా కమ్యూనిస్టుల యెత్తుగా కనుపిస్తుందికేంటి! (కొరవ 6 వ పేజీలో)

## గాడూరింతాడు తెగింది.

అంతర్జాతీయ ప్రఖ్యాతిగల గూడూరుబోర్డు పార్లమెంటు 16 గురు సభ్యులలో 12 గురు ఆత్మగౌరవంగలసభ్యులుమాత్రం రాజీనామా పెట్టి తమ సభ్యత్వ పదవు లనేదూదిపింజలను ఎగరదన్నారు.

లింగులింగుమని ఇహవుంచేది. "ఏమ్మా ందుకు పూడదెరకగూడదో సంభాయిపిచెప్పమ"ని ప్ర భు త్వం చే త రెం డు మార్లునోటీసు యిప్పించుకొన్న గౌరవనీయులైన ప్రెసిడెంటున్నూ, మధ్యలో రావుసాహెబ్ అయిన యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారున్నూ, మొదటినుండి సాహెబ్అయిన వైస్‌ప్రెసిడెంటు ఓరూరు మహమ్మద్ షరీఫ్ సాహెబ్ గారున్నూ, ఆజన్మాంతం సాహెబుల కుటుంబంలోనేపుట్టిన షేక్ దాదర్‌ల్లి సాహెబ్‌గారున్నూ, అప్పటికి ఎన్నాళ్లైతేనేం ముగ్గురు సాహెబులున్నూ, ఒక నాగ సాహెబ్ పంటకాపు, దాస్తిరి, బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డిగారున్నూ, మొత్తం 4 గురు. అంతే. అధ్యక్ష ఉపాధ్యక్షులు యిద్దరున్నూ, ఒకసాహెబ్, ఒకనాగసాహెబ్, మొత్తం ఆర్గురు సభ్యులు యిద్దరున్నూ, మొత్తం పెరిసి కలో బస్తి కుల్లా గ్రాండుదోలక్ 4 గురు అతి రాలా నలుగురుసభ్యులుమాత్రం పార్లమెంటు చూడుటట్టుకొని ప్రేలాడుతున్నారు.

రాజీనామా పెట్టినందుకు ఆ పన్నెండుమంది మీద మానవన్నందనా తెల్సాయి కాదోలు రెడ్డారి చన్నోడు.

కొన్నాళ్లు పెన్నేలా
కొన్నాళ్లు చికటే
తెక్కాడెలియవె రామచిలుకా—

—మునాపర్.

పతిత ప్రజలు—2

మూలం : ఆచార్య రంగాగారి అముద్రితాంగ్లగ్రంథం.

# బ్రిటిష్ సామ్రాజ్యవాదుల స్వలాభ తృష్ణ

అనువాదం :
కె. యస్. సింహా.

మిత్రమండలి నాయకులైన తమ యుద్ధాశయాలను వ్యక్తీకరించారా? యూరప్ విషయమే మిత్రనాయకులు ఆలోచించుతూన్నపుడు, వారిలో ఇతర జాతులకు, ముఖ్యంగా పతిత ప్రజలకు అగా కీరణం ఏమూలనైన కపిపించుతుందా? మాజీ బ్రిటిష్ ప్రధాని కీ॥ శే॥ నెవెల్లి చేంబర్లేన్ "యూరప్ జాతుల స్వాతంత్ర్యముకు, ఐరోపీయ ప్రజాస్వామ్య సంరక్షణకు శక్తి కట్టాం" అని అన్నారు. మాజీ బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డు హాలిఫాక్సు (ఇర్విన్ ప్రభువు) బ్రిటిష్ పాలసీని గురించి ఇదే ధోరణిలో పల్కారు. నేటి బ్రిటిష్ ప్రధాని చర్చిల్, అసేమి, యిరేమని "యుద్ధం జయించటమే యుద్ధ ఆశయం" అని తెల్పారు. యుద్ధవిజయముకు బ్రిటిషు ప్రజలు, అనవ్యమైన త్యాగం చేస్తూన్నారు. యుద్ధ రంగం లోనూ, పారిశ్రామికరంగంలోనూ గూడ. ఐనప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వం తన యుద్ధాశయములనే స్పష్టీకరించలేదు. ఎందువల్ల? నిజమైన ప్రజాస్వామ్యాశయముకు కట్టుపడ తలచనందువల్లనా? ఇపుడు గొప్పగొప్ప ఆశయాలు ప్రకటిస్తే, అందులో కనీసం నాల్గోవంతయినా యీడేర్చవలసివుంటుంది. అందువల్లనే యీ మూగనోము పట్టారు బ్రిటిషు సామ్రాజ్యవాదులు.

## "సాధ్యమైనంతవరకు"

48 మాసాల యుద్ధానంతరం, ఇదిసిద్ధమని రేలక అందోళపడు యీనాడుగూడ, బ్రిటిష్ విశాలహృదయాన్ని కన్పరచలేదు. 1941 జూలైలో వలసదేశాంగ మంత్రికార్యాలయం ప్రకటన ఈ విషయం పుంఖానుపుంఖాలుగా కొట్టినట్లు చెపుతూవుంది. వలసదేశాలు లెక్కలేనంతగా ముడిపదార్థాలనేగాక, 200 లక్షల పౌనుల ధనాన్ని బ్రిటిష్ యుద్ధ ప్రయత్నాలకుగాను సహాయంచేస్తే, దానిని కృతజ్ఞతాపూర్వక వందనాలతో మాత్రం అంగీకరించింది: అంతేగాదు వలసదేశాల విద్యా ఆరోగ్యశాఖల అభివృద్ధి విషయమై సాధ్యమైనంతవరకు యేమరుపాటు వహించరాదని సూచించింది. ఏదట్లున్నా? బ్రిటన్‌కు ముద్ద చెప్పిన 2 కోట్ల పౌనులు కదలరాదు, అసలే నష్టాలతో, అప్పులతోగూడుకున్న బడ్జెట్లతో అట్లిట్లాడుచున్న వలస ప్రభుత్వముల ఆదాయంలోనుంచే: ఇది అసాధ్యమని, ఆచరణీయంకాదని వారికి బాగా తెలుసు: అందువల్లనే 'సాధ్యమైనంతవరకు' అను తోకకల్పింది: సామ్రాజ్యవాద సాహార్యత్వముకు ఇది చక్కని నిదర్శనం.

## డాలరు నిలవలు

అమెరికానుంచి యంత్రసామగ్రి దిగుమతి చేసుకొని, దేశీయ పరిశ్రమల అభివృద్ధికి, యెక్కడ కృషిచేసుకుంటారో అని "డాలరునిలవలు" తగ్గించుకోవద్దని హెచ్చరించారు: వలసదేశాల 'డాలర్ నిలవలన్నిటినీ బ్రిటన్ తనకు లాభదాయకమగు రీతిన నిర్బంధించింది: యుద్ధంమూలంగా, సహజంగా కోల్పోయిన ప్రపంచ మార్కెట్లనుగాని, వాటిబదులు యితర మార్కెట్లనుగాని పొందరాదు, దేశీయ పరిశ్రమలు వృద్ధిచేసుకోరాదు. ఇంతకన్నా పతితప్రజా శ్రేయోహీకరమైన సామ్రాజ్యవాద పాలసీ మరొకటుంటుందా?

1941 జూలైలో వలసదేశాల మంత్రాంగ కార్యాలయంనుంచి, వలసదేశాలలో నిరుద్యోగ నిర్మూలనకు, ఆర్థికాభివృద్ధికి నిజమైనకృషి జరగనున్నదని ఒక ప్రకటన బయటకొచ్చింది. దీనికి డబ్బు ఎక్కడనుంచివస్తుంది: అనే విషయం స్పష్టపరచబడలేదు, చెప్పుకోతగినంత అభివృద్ధి జరుగుటకు, చాలాకాలం పట్టుతుందనటంలోనూ మాత్రం జాగ్రత్త పడిందాకార్యాలయం.

## ధర్మకర్తృత్వం

కేరి, మాక్మిలన్, నార్మన్‌లీస్ లాంటి విఖ్యాతిక రచయితలు వలసదేశాల పారిశ్రామికాభివృద్ధికి బ్రిటన్ అప్పులు, గ్రాంటులు యివ్వాలని, వాటి వ్యాపారపంటలు ఇతరదేశాలకు యెగుమతికాకుండా, ఆయాదేశాలలోనే పరిశ్రమలు నెలకొల్పాలని, అంటే ముడిపదార్థాలు యెగుమతిచేసుకొనే దేశాలుగా గాక పారిశ్రామికంగా స్వయం పోషకదేశాలు గావాలని, అట్లు చేయదాధ్యత బ్రిటన్‌దే అని హెచ్చరించారు. వలస దేశాభివృద్ధి సంఘం ఒకటివుండేగాని, దానికి తగిన డబ్బులేదు "అంతర్జాతీయ వ్యవహారముల సంస్థ"వారు "తమ వలసదేశాల పారిశ్రామిక అభివృద్ధికి, బ్రిటన్ వుదారత్వం ప్రదర్శించాల"ని చేసిన విజ్ఞప్తి అరణ్యరోదనమే అనుటకు సందేహం లేదు. ఇది 2 కోట్ల పౌనుల ధనమేగాక, యుద్ధావసరాలగు ముడిపదార్థాలుగూడ లెక్కలేనన్నిగా యిస్తూన్నందుకు ప్రతిఫలం. వలసదేశాలపై బ్రిటన్ ధర్మకర్తృత్వఫలితమిది:

## స్వరాజ్యం సున్న

1942 మే మాసములో బ్రిటిష విదేశాంగమంత్రి ఆంథోని యీడెన్ "యుద్ధానంతరంగూడ బ్రిటన్ పాలన క్రింద వలసదేశాలువుండి తీరుతాయని, వలసదేశాలకు స్వరాజ్యం యివ్వటం అనే ప్రస్తావన రావటానికే వీలులేదని" చాటుతూ అట్లాంటిక్ చార్టర్ అన్ని జాతులకు, అన్నిదేశాలకు వర్తిస్తుందని డంకబజాయిస్తూ 1941 ఆగస్టులో వచ్చిన అట్లీ పుర్రాహంపై నీళ్ళు జల్లేశాడు, రంగుభేదములులేకుండా ప్రపంచ మంతటికీ అట్లాంటిక్ చార్టర్ అన్వయించుతుందని అమూలనుంచి బాజావెల్లి పాలికేకలుపెడుతున్నా: "వలసదేశాలకు అది అన్వయింపబడున"ను ముక్కయింతవరకు చర్చిల్ నోటివెంబడి రాలేదు. లండన్‌లో తలదాచుకున్న డచ్ ప్రధాని "ఒకరకమైన" స్వాతంత్ర్యం కోటిమంది డచ్ యిండియన్స్‌కు యిస్తామంటాడేగాని, "సంపూర్ణస్వేచ్ఛ" అనుమాట రాదాయన నోటి వెంట: జపానును ఓడించి బర్మాను పునరాక్రమించుకున్న పిమ్మటనైన, బర్మాకు స్వాతంత్ర్యం యిస్తామంటూ యింతవరకు చర్చిల్‌గాని, మరే బ్రిటిష్‌మంత్రిగాని మాట యివ్వలేదు:

—(సశేషం)

యుద్ధంలో—

# స్టాలిన్ యెత్తుగడ: కమ్యూనిష్టుల గుండెదడ

5

—కోలనార్

" స్వదేశంలో - స్వీయసామ్రాజ్యవాదమును బలపరుస్తూ, శత్రుసామ్రాజ్యవాదమును మాత్రమే నిరసించటమంటే - సామ్రాజ్యవాదముకు బలముచేకూర్చుటయేగాని మరొకటి కాజాలదు. సామ్రాజ్యవాదముకు ప్రతికూలంగా నిజమైన, నిశ్చయమైన పోరాటాశయమునకు, స్వీయ సామ్రాజ్యవాదముతో పోరాటం జరుపుటే అగ్నిపరీక్ష. శ్రామికులు రాజ్యాధికారం వహించినపుడు మాత్రమే " విప్లవకర దేశరక్షణ " అను ప్రశ్న రాగలదు. "

—వి. ఐ. లెనిన్.

గతవారం బ్రిటన్ - రష్యాలకు ఏ పరిస్థితులలో మైత్రి సాసగిందో చూచాం. యుద్ధావసరంగా ఏర్పడిన మైత్రేగాని, ఆశయాలు వేర్వేరే అని తెలుసుకోగల్గాం.

ఈ మైత్రిని ఆధారంచేసుకొని కమ్యూనిస్టులు గాలి మేడలు కట్టుకుంటున్నారు. ఆంగ్లో - సోవియట్ ఒడంబడికకు విపరీతవ్యాఖ్య లివ్వటంలో మొనగాళ్లయి-సత్యాన్ని మరుగుపరుస్తున్నారు. ఈ విపరీత బుద్ధి ఫలితమే పతిత ప్రజల స్వాతంత్ర్య వినాశకర వినాదమగు "ప్రజాయుద్ధ వినాదం" లేవదీశారు.

రష్యాను అనుకరించుటయేగాని-

" కార్మికవర్గం జాతీయహద్దులను గుర్తించదు. కార్మికవర్గ ప్రభుత్వమున్న దేశం తప్ప (వారికి) వేరే మాతృదేశంలేదు" అని మొదలుపెట్టారు.

అంటే రష్యా శ్రేయస్సే ప్రపంచ ప్రజలందరి శ్రేయస్సు అన్నమాట: అంతవరలోనన్నా అయితే కొంతవరకు సహనం వహించవచ్చు. కాని కార్మికవర్గముకు సోవియట్ రష్యాయే మాతృదేశం అంటే మరొకదేశాన్ని తమదేశంగా భావించరన్నమాట: అంతేరష్యా రాజనీతిని తు.చ తప్పకుండా అనుసరించి తీరుతారన్నమాట. ఇది యెంతటి విదుష్టతంతో జరిగిన. ధనికవర్గాలు అధికారంలోవున్న దేశాలలో విపరీత పరిస్థితులకు దారితీస్తాయి అని జ్ఞాప్తికితెచ్చేవిన హెచ్చరికను ముక్తిన తుదిని పారవేశారన్నమాట:

రష్యాను గ్రుడ్డిగా అనుకరించుతూ, స్వదేశ పరిస్థితులను గమనించక, రష్యన్ రాజనీతికి అనుకూలంగా తమ పాలసీలను నిర్ణయించుకుంటున్న దాని ఫలితంగానే—

"ధనికదేశాల కార్మికవర్గం బ్రహ్మాండమైన పోరాటంలో పాల్గొనటానికి—అది మన దేశంలోని విదేశ సామ్రాజ్యపాలకుల పారద్రోలిన, లేకపోయినాసరే—ఆహ్వానింపబడింది... సోవియట్ యూనియన్‌యొక్క శత్రుశత్రువు తమ అందరి ప్రధాన శత్రువు" అని అనగలుగుతున్నారు. కాపీ లెనిన్ హితవును లక్ష్యపెట్టుటలేదు.

సర్వేశ్వర ప్రగల్భాలు.

ఇక యూరపియన్ యుద్ధ నాయకత్వమును గురించి వ్రాస్తూ-

" యూరప్ ఖండంలో సోవియట్ యూనియన్ ఒకటి తప్ప మరొక మిలిటరీ బలంగల ప్రభుత్వం మిగులలేదు. అందువే బ్రిటిషు సామ్రాజ్యవాదులు తమను రక్షించుకోటానికి సోవియట్‌తో సంధిని ఆశించవలసి వచ్చింది" అంటూ "ఇదివరకు ప్రజాశక్తులు సాధించలేని పంధని. బ్రిటిషు బ్రతుకుకే రానున్న ప్రమాదపరిస్థితులు, సంధినియిట్లా చేయగల్గాయి" అన్నారు.

ఈ విధంగా బ్రిటన్ రష్యా వంకక్రిందకు దూరపలసిన పరిస్థితులు (ఒక్కటితంలో) యేర్పడ్డాయని నస్తుమంటారు. కానీ గత 33 మాసాలలో యుద్ధనాయకుల మనోభావాలను స్పష్టంగా తరచి, విమర్శిక దృష్టితో పరికించితే, రష్యా నాయకుడు స్టాలినే, రష్యా శ్రేయోభిలాషిపై, సామ్రాజ్యవాదులు, చర్చిలు వాదుల బలవంతంపైనగాని చేయించలేని దెబ్బ నోపి విప్లవ ప్రతిఘాతుక చర్యల చేయక తప్పించిగా దని తెలుస్తుంది.

ఇదంతా స్టాలిన్ యుద్ధావసరంగా జరిపిన అకృత్యాలేగాని నిజమైన విప్లవవాది, విప్లవకృపస్థితో వల్కొట్లయితే ఈచర్యలను సమర్థించజాలరు. ఇవే కంప్లుతెరసించి యుద్ధనాయకత్వం అమెరికా బ్రిటనులదేగాని రష్యాది కానేరదని విదితమవుచున్నవి.

సామ్రాజ్య దౌర్జన్యం:

అరహాస్యాన్ని అతి జాగ్రత్తగా మరుగుపరచు దాక్షిణ్యం బ్రిటిష సామ్రాజ్యవాద రాజకీయజ్ఞులకే చెల్లు. కాని రష్యాతో బ్రిటన్ చేసుకున్న సహాయసంధికే చిలవలపలవలువేసి రష్యా నాయకత్వముక్రిందకు బ్రిటన్‌వచ్చిందంటున్నారు మన దయ్యాలు.

దాని అసలు రహస్యం కొంచెం గలవారందరికీ, చెపుతువున్న వారందరికీ తెలిసియేవుంటుంది. గత ప్రపంచయుద్ధకాలంలో పెట్రోగ్రాడ్ (నేడు లెనిన్‌గ్రాడు) సేనానాయకుల మహాంలో తరచువాడబడు సామెతవొకటుండేది. అదేమిటంటే—

"రష్యన్ సైనికులచివరివాడు చనిపోయేవరకు, రష్యన్ సైనికులచే యుద్ధం జరిపించుటకు బ్రిటన్ శపథం బూనింది."

అంటే రష్యాకు శపథమెక్కించి" రష్యా మహోత్సాహలు చేస్తున్నారు. రష్యాకు మేం అన్నివిధాలా సహాయంచేస్తాం, రష్యా విజయాలకు గర్వించదగినవారే మేం" అను ఇత్యాది మాటలతో కాలం వెళ్లబుచ్చుతూ రావటం బ్రిటిష సామ్రాజ్యవాద రాయబారుల సహజలక్షణమన్నమాట:

రెండవ రంగ కాలక్షేపం.

దాని పర్యవసానమే 1942 అంచుతే పెరగాముని హామీయిచ్చిన రెండవరంగం యింకా వాయిదాలు పడుతూనే వస్తున్నది. చివరకు 1944 మార్చిలో గూడ చర్చిల్ రెండవరంగమును గురించి "రష్యా వారికేం- నేలమీద యుద్ధంగాబట్టి, నీళ్ళమీదనుంచి సైన్యాలు దించవేయుటలోగల కష్టములు తెలియనందున రెండవరంగం యేర్పడలేదని అసంతృప్తి కలిగివుంటారు" అన్నాడంటే రెండవరంగం విషయంలో ఒప్పుకుంటి వాగ్దానం ప్రయోజనమేమిః తినేవాడికి తెలుస్తుంది పిటి చారు అంటూ, మరికొంత కాలంవాయిదావేయాలనే దృష్టిని కన్పరుస్తున్నాడన్నమాట:

ఇదేనా రష్యా యుద్ధనాయకత్వం వహించటం:

ఈ విషయం మరికొంత వివరంగా వచ్చేవారం చర్చింపుదాం.

---

జమీన్‌రైతు చందా:

| | |
|---|---|
| సంవత్సరానికి | 6—0—0 |
| అర్ధ సంవత్సరానికి | 3—12—0 |
| విడి ప్రతి | 0—1—6 |


## ముఖ్య గమనింపు

ఆనంద సుధ :—బలహీనతకు, అలసటవలన కలిగిన సమస్తవ్యాధులకు 8 బా. రు 2 8 0

సుధాకస్తూరివటి :—అజీర్ణము, జ్వరము, మొదలగువ్యాధులకు 60 మాత్రలు రు 0 8 0

ఆరోగ్యసుధ :—సమస్త మేహవ్యాధులకు 60 మా. రు 4 0 0

స్త్రీసుధ :—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా. రు 5 0 0

భృంగామలకతైలం :—సమస్త శిరోవ్యాధులకు 4 బా. 1 0 0

హరిఫల రసాయనము :—సమస్త వైశ్యవాధులకు 4 బా. 1 0 0

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు.
రాజమండ్రి. (M. S. M. Ry.)

బెస్సరేబియా పుట్టుపూర్వోత్తరాలు:

# ఒకేదెబ్బకు రెండు పిట్టలు

## స్టాలిన్ రాజనీతికి విజయ చిహ్నమే బెస్సరేబియా

రెడ్ ఆర్మీ బెస్సరేబియాలో ప్రవేశించటంతో, దాని విషయమై అర్థిన భిన్నతలు ప్రారంభమైనాయి. బెస్సరేబియా మాదంటే, మాదని రష్యావారు, రుమేనియావారు ముందుకొస్తున్నారు. అసలీ బెస్సరేబియా పుట్టుపూర్వోత్తరాలు ఆలోచింతాం.

నల్ల సముద్రప్రాంతంలోని, సారవంతమైన వ్యవసాయిక రాష్ట్రం యీ బెస్సరేబియా. దీని జన సంఖ్య 28 లక్షల 87 వేలు. అందులో 1608 వేలు రుమేనియన్లు, 358 వేలమంది రష్యన్లు, 315 వేలమంది యుక్రేనియన్లు, పోనూ మిగతా 590 వేలమంది యూదులు, బల్గేరియనులు, జర్మనులు, టర్కులు మున్నగు జాతులవారు. బెస్సరేబియాలో ముఖ్యంగా గోధుమ, మొక్కజొన్న పైరులవుతాయి.

### 1917 కు పూర్వం

1367 మొదలు 1812 వరకు మొల్డేవియా రాజ్యంలోచేరి మొల్డేవియాతోసహా యీరాష్ట్రంగూడ టర్కీ అలన, పాలన క్రిందవుండేది. కాని దీన్ని 1812 టర్కీ-రష్యా యుద్ధానంతరం, మొల్డేవియానుంచి విడదీసి, రష్యా పాలనక్రింద పెట్టింది టర్కీ. నలభై సంవత్సరాలైన పిమ్మట, మూడు దక్షిణజిల్లాలను తిరిగి మొల్డేవియాకు ఇచ్చివేసింది రష్యా. కాని మళ్లీ 1878 లో కొత్తగా యేర్పడ్డ రుమేనియా (మొల్డేవియా, వల్లాచియాలు కలసి ఏర్పడిన రాజ్యం) టర్కీకి యెదురుగా జరిగిన యుద్ధంలో రష్యాచేసిన సహాయమునకు ప్రతిఫలంగానూ, రష్యావారి వద్దనుంచి డోబ్రుజా ప్రుత్తరభాగాన్ని దీసుకున్నందున, తిరిగి ఆమూడు జిల్లాలను రష్యాకు కలిపింది.

1917 రష్యా విప్లవకాలములో, మొల్డేవియా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని, నవంబరు 21 తేదీన రష్యాలోనే స్వతంత్ర ప్రజాస్వామ్యముగానుండ కోరింది.

### రుమేనియాలో భాగమైంది.

1918 జనవరిలో సంపూర్ణ స్వాతంత్ర్యమును ప్రకటించుకోటంతో, దేశంలో అల్లకల్లోలంబయలుదేరింది. అల్లరులను అణచుటకై రష్యా, రుమేనియాల సహాయాన్ని మొల్డేవియా అర్థించింది. రుమేనియా ముందుగావచ్చేసి, బెస్సరేబియాను ఆక్రమించుకొంది. ఈ ఆక్రమణకు రష్యా తన అసమ్మతిని తెల్పగా, 1918 మార్చి 9 తేదీన తన సైన్యాలను ఉపసంహరించుకుంటానని రుమేనియా మాట యిచ్చింది. కాని సైన్యాలు ఉపసంహరింపబడక ముందే—మార్చి 27 తేదీన — రాష్ట్రీయ స్వాతంత్ర్యము ననుభవించు షరతుతో—రుమేనియాలో చేరిపోవుటకే బెస్సరేబియా పార్లమెంటు (డయట్) తీర్మానిం చేసింది. ఎనిమిది మాసాల పిమ్మట ఆ షరతుగూడ ఉపసంహరించుకొని, రుమేనియా రాజ్యభాగంగా మారిపోవటంతో బెస్సరేబియా పార్లమెంటుగూడ రద్దయింది. ఈ కలయికను మిత్రరాజ్యాలు గుర్తించినాయిగాని సోవియట్ యూనియన్ దీన్ని అంగీకరించలేదు.

### తిరిగి రష్యాక్రింద.

1939 రష్యా - జర్మనీ ఒడంబడిక సంధి ననుకూలంగా తీసుకొని, 1940 జూలై 4 తేదీన, బెస్సరేబియాను, దానికి అంటియున్న ఉత్తర బుకోవినాను రష్యా ఆక్రమించుకుంది. అదివరదాక సోవియట్ యుక్రేయిన్‌లోని భాగమగు మొల్డేవియన్ రిపబ్లికులో బెస్సరేబియా కలప బడటంతో, విస్తృతమైన మొల్డేవియన్ రిపబ్లిక్‌గూడ ఫెడరల్ రిపబ్లిక్ హోదా పొందింది. యుక్రేనియన్ ప్రజలు అధికంగా వుండే అక్కెర్మాన్‌లాంటి జిల్లాలు, సోవియట్ యుక్రేయిన్‌లో కలుపబడినాయి. బెస్సరేబియాలోని లక్షమంది జర్మనులు యిచ్చిపుచ్చుకోలు క్రింద జర్మనీకి పంపబడ్డారు.

### మళ్లీ చెయ్యిమారింది

కాని సంవత్సరం తిరగకముందే - 1941 జూన్ 22 తేదీన రష్యాపై జర్మనీ దండయాత్ర ప్రారంభించటంతో - జర్మనీతోచేరి, జర్మన్ సహాయంతో బెస్సరేబియాను రుమేనియా ఆక్రమించుకొంది. జర్మనీకి అనుకూలుడగు అంటొనెస్కూ పరిపాలనా హయాంలో, రష్యనులను, యుక్రేనియనులను అణచి వేయుటకు విపరీతమైన బలం ప్రయోగించ నారవటం నిస్సందేహం.

### కీలుబొమ్మ నిర్ణయాలు

1812 లోనే టర్కీనుండి (అంటే రుమేనియా రాజ్యముకు రూపు యేర్పడకముందే) మేము తీసుకున్నామని రష్యా అనవచ్చు. అదంతా మాకెందుకు 1918 లో బెస్సరేబియా ప్రజాప్రతినిధులే మాతో కలయుటకు తీర్మానించారు. కాబట్టి బెస్సరేబియా మాదేనని రుమేనియా అనవచ్చు. అల్లయితే 1940 జూలైలో అదే బెస్సరేబియా ప్రతినిధులు మాతో చేరిపోవుటకు తీర్మానించారు కాబట్టి బెస్సరేబియా మాదేనని రష్యా బల్లగుద్ది వాదించవచ్చు. ప్రజాప్రతినిధుల నిర్ణయాలు ఆరెండు సందర్భాలలోనూ శక్తి చేకూర్చిన వారికి అనుకూలంగా వున్నాయనుట మాత్రం నిర్వివాదం.

### ప్రజల నిర్ణయం

అయితే గమనించదగ్గవిశేషమేమంటే 1940 లో బెస్సరేబియాలోనుండి రష్యాలోకి కాందిశీకులుగా తరలిపోతున్న ప్రజానీకంపై రుమేనియా ప్రభుత్వం మరపిరంగులుగూడ ప్రేల్చింది. ఇది ప్రజలు ఏవైపుకు మొగ్గుచున్నారో విశదపరచుతుంది.

చారిత్రాత్మకంగా చూస్తే 1812 నుండి (1918-40 మధ్యకాలములోతప్ప) రష్యాలోవున్న బెస్సరేబియా విషయంలో రుమేనియాకు హక్కులేదు. రష్యాగూడ అన్నిరాష్ట్రాలకు సంపూర్ణ స్వాతంత్ర్యం వుండేట్లు వేర్వేరుసైన్యాలు, విదేశాంగ కార్యాలయాలుండేట్లు రాజ్యాంగచట్టంలో మార్పుచేసింది యిటీవలనే.

ఇట్టి అవకాశం మరే దేశం చూపలేదు. కాన బెస్సరేబియా స్వేచ్ఛ ననుభవించుదామను కుతూహలంతో రష్యావైపే మొగ్గు చూపుతుంది. బెస్సరేబియా ధనికవర్గాలయాటలు చెల్లకుండా, అధిక సంఖ్యాకులుగా వున్న సోవియట్ యుక్రేనియన్లు, సోవియట్ మొల్డేవియన్లు వుంటారుగదా: ఈవిధంగా ఒకేదెబ్బకు రెండుపిట్టలను బుట్టలోవేసుకుంటున్నారు, స్టాలిన్.

# శ్రోత్రియం గ్రామ రైతులకు జరిగిన అన్యాయము

ఎస్టేట్ ల్యాండ్ ఆక్టు 1936 సం॥పు 3.వ సవరణ ప్రకారము, శ్రోత్రియం గ్రామముల (ఇనాం గ్రామముల) రైతులకు అంతకుముందు జిరాయితీ హక్కులేకున్నప్పటికిగూడ ఆసవరణ ప్రకారము 1933 సం॥ నవంబర్ నెల 1.వ తేదీనాటికి, రైతుస్వాధీనములోవున్న భూములకు రైతుకు జిరాయితీహక్కు కలుగజేయబడినది.

అయితే సదరు భూమియందు కుడివరం, మేలువరం, రెండుహక్కులు శ్రోత్రియందారుకు (ఇనాందారుకు) సంక్రమించియున్నయెడల ఆట్టిసందర్భములో ఒక్కసంవత్సరము శిస్తును మాత్రము శ్రోత్రియం దారునకు చెల్లించి జిరాయితీ హక్కును పొందుటకు రైతుకు అవకాశము యివ్వబడినది.

అట్లా కుడివరం, మేలువరం హక్కు శ్రోత్రియందారుకు వున్నది లేనిది తీర్మానించుటకు ప్రభుత్వమువారు ముగ్గురు సభ్యులుగల ఒక ప్రత్యేక కోర్టును ఏర్పరచి పరిష్కరించవలసినట్లు చట్టంలో ఉదహరించినారు.

ఆప్రకారం ఈ జిల్లాలోకూడా ఆట్టికోర్టు యేర్పడినది. షుమారు 280 శ్రోత్రియాలకుగా 7, 8, మంది, శ్రోత్రియందార్లు మాత్రమే సదరు కోర్టునెదుట అర్జీలుపెట్టి పరిష్కారమును పొందియున్నారు. తక్కిన శ్రోత్రియందారులు సదరు పరిష్కార హక్కుమునుకూడ కోల్పోయి యున్నారు. అనగా అట్టి పరిష్కారము పొందని శ్రోత్రియాలలో 1933 సం॥ నవంబర్ నెల 1.వ తేదీ నాటికి రైతుస్వాధీనములోవున్న భూముల విషయములో తకరారు చేయుటకు శ్రోత్రియం దారునకు యెట్టిహక్కున్నూ లేదు.

ఇట్లావుండగా రైతులకు ప్రతికూలముగా యీమధ్య హైకోర్టులో ఒక తీర్పువచ్చినది. శ్రోత్రియము గ్రామాలలో యీ శ్రోత్రియం మొదటదానము ఇవ్వబడినప్పుడు, ఆగ్రామములో, యేమైనా మైనర్ ఇనాంభూములు వున్నయెడల ఆట్టిగ్రామము ఎస్టేటుక్రిందకురాదు అని ఆతీర్పు అభిప్రాయము. ఇందుతో 1936 సం॥ ఇనాముల ఆక్టుయొక్క ఉపయోగమంతా నిర్మూలమై పోయినది.

దీన్ని కారణంగా దీసుకొని చాలామంది శ్రోత్రియందారులు అనాదినుంచివున్న రైతు హక్కులనుగూడ పాటించక భూములనుండి రైతులను వెళ్లగొట్టుటకు ప్రయత్నిస్తున్నారు. ఇది చాలా అన్యాయము. దనిమీద ప్రీవీకౌన్సిలుకుబోయి రైతులు న్యాయంపొందుటకు శక్తిలేనివారుగనున్నారు.

కావున ఇందునుగూర్చి తగిన ఆందోళనచేసి, ప్రభుత్వము వద్దకు రాయబారముపంపి ఇనాంరైతులకు జరిగిన అన్యాయాన్ని తెలిపి సదరు హైకోర్టుతీర్పు అన్వయించకుండునట్లు ఆక్టును సవరింపచేయవలసియున్నది. కాబట్టి శ్రోత్రియం గ్రామాల రైతులు యీక్రిందిసంజాయిషీని వెంటనే మాకుపంపి పైకార్యమునకు అవసరమైన తోడ్పాటును యివ్వగలరని ప్రార్థన.

### కావలసిన సంజాయిషీ

1. మీ గ్రామములో పన్నుదు కాలమునాటికి మైనర్ ఇనాములు వున్నవా? (2) రైతు స్వాధీనములోవున్న భూముల విషయములలో శిస్తులు ఏరూపముగా చెల్లిస్తూవున్నారు. యికరాకు దామాష యెంత? (3) రైతులకు జిరాయితీ హక్కువున్నదా? (4) కోర్టులో భూములను గురించి వివాదములు వున్నవా? వాటి స్వరూపము? (5) 1936 సం॥ తదనంతరము రైతుకు జిరాయితి హక్కు అంగీకరించి ఇటీవల హైకోర్టుతీర్పు తరిమిల్లా వివాదములు ఏర్పడి యున్నయెడల వాటి వివరములు. (6) కుడివరం, మేలువరం హక్కులను గురించి ఇటీవల ఏర్పడిన స్పెషల్‌కోర్టులో శ్రోత్రియముదారు పిటీషన్‌పెట్టి తీర్పు పొందియున్నారా? ఆ తీర్పు వివరము. (7)పశువుల మేత విషయములో యేమైన తకరర్లు వున్నవా? అవి ఎట్టివి? (8) పైసంజాయిషీ గాక ఇంకా యేమైన విశేషములు వున్నయెడల ఆవివరములు తెలుపవలెను. (9) ఈ విషయాలనుగూర్చి ఆ గ్రామములో యెవరితో వుత్తర ప్రత్యుత్తరములు జరుపవలెనోవారి పూర్తి అడ్రసు ఇవ్వవలెను. (10) ఈ సంజాయిషీ అంతా ఏప్రెల్ నెలాఖరులోపల ఈక్రింది చిరునామాకు పంపవలెను.

నెల్లూరుజిల్లా
జమీన్‌రైతు సంఘము,
జమీన్‌రైతు కార్యాలయము, నెల్లూరు.

—పేరారెడ్డి, మహానందచౌదరి,
అధ్యక్ష, కార్యదర్శులు.




డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.




నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనిచో ఆర్డరిచ్చుచో వెంటనేచేసి యివ్వబడును.

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుంచి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 5-0-0.
డాక్టరు బొమ్మా శేషయ్య
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

కృష్ణా అండ్ కో.,
బుక్ సెల్లర్సు etc., ట్రంకురోడ్డు
(పొగాకు మండీ) నెల్లూరు.
మావద్ద అన్నిరకముల స్కూలుపుస్తకములు స్టేషనరీ సామానులు రోజా అవసరములు ఎవరికి యే రకము కావలసినను చౌకధరలకు దొరకును.

నవ యౌవనము
ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుత్తమమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకముల రతిక్రీడయందు సాటిలేని ఆనంద మిచ్చును. డబ్బా రు. 1-0-0.
మదనమురళిఫార్మసీ, రైనాలబజారు, మదరాసు
నెల్లూరు: ఆర్యఫార్మసీ, ట్రంకురోడ్డు,

# రష్యా-జపానుల ప్రణయం!

మణిపూర్‌లో త్వరలోనే తీవ్రయుద్ధాలు జరుగనున్నాయి.

## అస్సాంలో యుద్ధం

అస్సాంహద్దు దాటి మణిపూర్ సంస్థానంలోనికి ప్రవేశించిన జపానుసేనల విజృంభణాన్ని అరికట్టడానికి మనసేనలు శాయశక్తులా ప్రయత్నించేస్తూవున్నవి. ఇంఫాల్‌కు 10 మైళ్ల దూరంలో యుద్ధం తీవ్రంగావుంది. 125 మైళ్లవరకూ వ్యాపించివుండే టిడ్డింరోడ్డుపై ఆకస్మికదాడిచేసిన శత్రువులను మిత్రులు తీవ్రంగా ఎదిరించుతున్నారు. శత్రునాశనం చేయడం తీవ్రంగా జరుగుతుంది. టిడ్డింనకు 20 మైళ్లు ఉత్తరంగా ఉన్న ప్రదేశంలోను, ఇంఫాల్‌కు ఆగ్నేయంగాపోతూవుండే 70 మైళ్ల టామూరోడ్డుపై 35 మైళ్ల దూరంలోనూ, శత్రువులతో సంకులయుద్ధం సాగుతూన్నది. ఈయుద్ధ సంరంభాలవల్ల మన సేనల సరఫరాకు అట్టే అపాయంలేదు. ఈప్రాంతములోని యుద్ధరంగాలన్నిట్లా ముఖ్యయుద్ధం ఇంఫాల్‌కు ఈశాన్యంగా జరుగుతోంది. ఈవైపునుంచి 3 దళాలుగా జపానువారు ఇంఫాల్‌పైకి ఎత్తివస్తున్నారు. ఉఖ్రూల్ ప్రాంతానికి ఈరోడ్డుపోతూంది. ఉఖ్రూల్ రోడ్డుపై 10 మైళ్ల దూరంలో శత్రువుల ఒత్తిడి మరీ అధికంగావుంది. ఇంతేకాకుండా ఇంఫాల్‌కు 30 మైళ్ల ఉత్తరంగా దిమాపూర్-ఇంఫాల్‌రోడ్డుపై ఉండే కోహిమాఅనే ప్రదేశంపైకి జపానువారు ఎత్తిపోతున్నారు. శత్రువులు తమ యుద్ధాలలో మొదటిసారిగా ఇప్పుడు తేలిక టాంకులను ఉపయోగిస్తున్నారు. మనవారందరూ జపానువారిని ఎదుర్కొనడానికి పూర్ణంగా సంసిద్ధులుగా నున్నారని మిత్రమండలివారిమాట. ఇంఫాల్‌కు ఉత్తరంగా మణిపూరురుహాద్యే మార్గంలో 30 మైళ్ల దూరంలో జపానువారు విడిసివున్నారు. ఈ ప్రాంతంలో ప్రఖ్యాత వైమానిక యోధుడు జనరల్ విన్‌గేట్ అనే ఆయన ఏరోప్లేను ప్రమాదంవల్ల మరణించారు.

## ప్రధాన సేనాధిపతి ప్రసంగం

శుక్రవారంనాడు 31-3-34 తేది కేంద్ర శాసనసభలో మాట్లాడుతూ మనదేశపు ప్రధాన సేనాధిపతి ఈ అస్సాంహద్దులో జరిగే యుద్ధంవల్ల అస్సాంకుగాని హిందూదేశానికిగాని ఏలాటి అపాయంలేదు అని అన్నారు. జపానువారు ఇంఫాల్ పైకి దక్షిణంనుంచీ ఆగ్నేయంనుంచీ ఈశాన్యంనుంచి వచ్చేసందర్భంలోవారుకొన్ని విజయాలను సాధించినా వీనిలో మొదటి రెండు సన్నాహాలకీ ఏలాంటి ప్రాధాన్యమున్నూ ఈయన యివ్వలేదు. ఆ రెండుప్రయత్నాలవల్ల చిన్ పర్వతాల ప్రాంతంలోవుంటే మిత్రసేనలను వేరుచేయడమే శత్రులక్ష్యంకాని ఇంఫాల్ ప్రాధాన్యాన్ని ఈయన గుర్తించకపోలేదు. జపానువారి ఒత్తిడిని తప్పకుండా అరికట్టగలమని ఈయన చెప్పడంవల్ల మనకు కొంచెం ఊరటలభించినట్లు.

## బర్మాయుద్ధం

బర్మాలో ఉత్తర ప్రాంతంలోనుంచి చైనాసేనలతో వస్తూండే అమెరికా దళం బాగా పురోగమిస్తున్నది. మోగాంగు నదిపైన ఉండే కేంద్రస్థానం లాదాన్‌ను చైనా సేనలు పట్టుకొన్నవి. హుకాంగులోను లాయాంగులోనూ పర్వతప్రాంతాల్లోఉండే జపానువారిని తరిమినారు. అరకాన్ రంగంలోచెప్పతగిన విజయాలుగాని పురోగమనం కాని లేదు. కాని హిందూమహాసముద్రంలో జపానువారి నావికాదళం ఇక విజృంభించవచ్చునని కూడా ఒక ప్రఖ్యాత బ్రిటిష్ నాయకుడు అంటున్నాడు.

## రష్యా-జపానుల ప్రణయం

ఇవి యిట్లుండగా రష్యా-జపానుల మధ్య రెండు సంధి పత్రాలచేవ్రాలు జరిగింది ఈవారంలో దీనివల్ల ఉత్తర సఖలిన్ (Sakhaline) ద్వీపాలలో జపానువారికుండే నూనెగనులపైనా బొగ్గుగనులపైనా ఉండే హక్కులను జపానువారు రష్యాకు ఇచ్చివేశారు. ఇది గాకుండా ఆయా గనులలోఉండే జపాను ప్రజలను స్వదేశాలకు పంపించే నిర్ణయమైంది. ఇదే సందర్భంలో పసిఫిక్ సముద్రప్రాంతాలలో చేపలుపట్టే విషయంలో 1928 సంవత్సరంలో ఏర్పడిన సంధి ఏర్పాట్లను మరి 5 సంవత్సరాలు పొడిగించినారు. యుద్ధం ఉండేంతవరకూ ఒకా నూనె గనులనుంచి నూనె జపానువారికి అందదుగాని ఇప్పుడు వారికి ఉండే నూనె నష్టంయిది అనుభవించవచ్చు. చేపల ఒప్పందం ప్రకారం "కాంచాట్కా"కు తూర్పుగా ఉండే సముద్రంలోనూ "ఒలుటార్స్కి" ప్రదేశాన్ని అనుకొనియుండే సముద్ర ప్రాంతంలోనూ జపానువాళ్లు యుద్ధం అయ్యేంతవరకూ చేపలుపట్టకూడదు. విదేశీయు లెవ్వరూ ఈ ప్రాంతాలలో అడుగుపెట్టకూడదు. ఈ ప్రాంతాలలో ప్రఖ్యాత సోవియట్ నిలవరం వ్లాదివాస్టక్ ప్రాంతంకూడా చేరివుంది. ఈసంధిషరతుల భావమేమి? జపానువారికి తమకు లొంగిన దేశాలలోనుంచివచ్చే నూనె అపారంగా ఉండడంవల్ల సఖలిన్‌లోని నూనె లేకపోతే పోయిందను కొన్నారా? జర్మనీతోటి సంబంధంలో నమ్మకం తగ్గిందా? ఏది ఎట్లున్నా పసిఫిక్ రంగములో అమెరికాతో తన యుద్ధం ముగిసేంతవరకూ తాటస్థ్యంలో రష్యాతో దాంపత్యం నెరపుతుంది జపాను. ఐర్లాండులో జపాను జర్మనీ రాయబారి స్థానాలు ఉండకూడదని అన్న అమెరికా బ్రిటనులు ఈ విషయంలో ఏమీ చేయలేదు. అమెరికాను రష్యా అరువుకవులు చట్ట కీర్యా ఇంకా కొన్నాళ్లవరకు సరఫరాలు పంపవలసినదనికోరగా పసిఫిక్‌యుద్ధంలోపూర్తిగా తమసహకారంచూపిస్తే అలాగేచేస్తాం అభ్యంతరం లేదన్నారట. అంటే జపానుకు వ్యతిరేకంగా మా ప్రక్కనవుండమని కోరినట్లు అర్థం-బ్రిటిషు పత్రికలు రష్యాకు గొప్ప రాజకీయవిజయం లభించిందనిచంకలు తట్టుకుంటున్నారు. యదార్థమేమిటో?

## రష్యా యుద్ధం

జర్మనీపై రష్యావారి దాడి తీవ్రంగా జరుగుతున్నది. రష్యనుసేనలు ప్రూత్ నదీతీరంలో చేరినవి. దక్షిణరంగంలో వీని పురోగమనం తీవ్రంగా ఉంది. డాన్యూబ్‌లోయ మార్గాన్ని అదుపులో ఉంచే సెర్నౌటి అనగా బుకోవినా ప్రధాన పట్టణం రష్యనుల వశమయింది, ఇవిగాక చెకోస్లోవేకియాకు దారితీసే కార్పేథియన్ కనుమలలో ఒకదానిని వశపరచుకొన్నారు. హంగెరీకిపొయ్యే మార్గంకూడా వశమయింది. రుమేనియాలోనికి రష్యన్ సేనలు చొచ్చుకొని పోతూన్నవి. 15 మైళ్లు లోనికిపోయినవి. జర్మను సేనానికి ముఖ్యనిలవరమైన జాస్సీపైకి రష్యనుసేనలు పురోగమిస్తున్నవి. టార్నొపోల్ రంగంలో చాలభాగం రష్యనుల వశమయింది. రుమేనియా దేశంలో తమకేమీ ప్రదేశకాంక్షలేదని రష్యావారు ప్రకటించారు. దక్షిణంగా ఒడెస్సాకోసరం యుద్ధం తీవ్రపరుపబడింది. 2½ సంవత్సరాలుగా జర్మను ఆధీనంలో ఉండే ఒడెస్సాకు ఆయువుపట్టుగా ఉండే నికోలెవ్‌ను రష్యన్లు వశపరుచుకొన్నారు. ఈ రంగంలో జర్మనులు ఓడిపోవడము తథ్యం. ఈ ప్రదేశమే కాకుండా ఒడెస్సాకు ఎదురుగా నల్లసముద్రతీరంలో ఉండే "ఒచాకావ్" రేవుపట్టణాన్ని రష్యన్లు పట్టుకొన్నారు అందువల్ల ఒడెస్సాకు 40 మైళ్లలోకి రష్యన్ సైన్య నివహం చేరిందన్నమాట. క్రిమియాలో జర్మనుల గతి అధోగతి అనుకోవాలి. కదా! ఇదంతా జర్మనీ భయపడిపెళ్లినమా? మరేదన్నా మిలిటరీ సన్నాహమా అని కొందరు వితర్కిస్తున్న మాటకూడా నిజమే. కాని కొద్దిలోనే అదా వైబలుతుందిగా ఇటలీ యుద్ధం అక్కడెక్కడుంఖిందిముందుకు పోగడం లేదు. రెండో రంగం ముహూర్తం ఆసన్నం కాలేదు.

6-4-44




2nd WEEK

AT

Panduranga

ELLORE

Badalti - Dunia

MESSAGE

(Pygam)

The Next Change

AT

Vinayak ....

.... Nellore




Two up to date Social Hindi Pictures to our lot

*Distributors:- **Famous Talkies, NELLORE.***


## నెల్లూరు ముచ్చట్లు

(2 వ పేజీ తరువాయి)

### రాళ్ల పల్లివారింటిమీద రాళ్లు

"వారం రోజులుగా రాళ్లపల్లిన శేశయ్యగారి ఇంటిమీద రాళ్లుపడుతున్నవి. ఎక్కడనుంచివచ్చి పడేదీ ఎవ్వరికీ తెలియదంట్రు. చూచి వస్తామనిపోయినచుట్టు ప్రక్కలవారిమీద దమ్మిముద్దలు పడుతున్నాయి. ఇది దైవచిత్రమా? శుక్ర గ్రహమాయా? ఇదినాకళ్ల ముందర జరిగిన విషయం" అనికామేశ్వరరావుగారంటున్నారు.

### అవీ-ఇవీ :

జిల్లాబోర్డు క్రింద పనిచేసేవారికి ఉపాధ్యాయులకు ఏప్రెలు 1 తేదినుండి తరగతులు లేకుండా 10 ల వంతున కరువు భత్తా యిస్తారట.

• • •

ఏప్రెలు 8, 9, 10 తేదీలలో నెల్లూరు మూలపేట వేణుగోపాలస్వామి ఉత్సవాల సందర్భమున కుంభకోణం రాం పిళ్లైగారి నాగస్వర కచ్చేరీలు ప్రతిసా॥ 4 గం॥కు ఉండునని తెలుగా జ్ఞప్తిచేస్తున్నాం. మహదవకాశాన్ని జారవిడువకోండి.

• • •

పాటూరు సుబ్బరామయ్య కేసు అప్పీలు సెషన్‌కోర్టులో 30, 31 తేదులు జరిగింది. జడ్జిమెంటు వాయిదా 10 తేదికి—

• • •

కోర్టులమూత :—నెల్లూరులోని అన్నికోర్టులు ఈ 22 తేదితో మూత. 23 నుండి శలవన్నమాట. తిరుగా జిల్లాకోర్టు 24-6-44 న తెరుస్తారు. మునిసబుకోర్టులు 5-6-44 న తెరుస్తారు.

• •

తేలూరు వాసి పొన్నలూరు (పొట్టి రమణారెడ్డి) వెంకటనారాయణరెడ్డిగారు 5 తేది సాయంత్రం నెల్లూర్లో మరణించిరి. —విమర్శకుడు.

### సూళూరుపేట తాలూకా జమీన్ రైతు కమిటీ మీటింగు.

9-4-44 తేది సా॥ రైతుకమిటీ మీటింగు సూళూరుపేటలో జరుగును. తాలూకా జలాదారుల దుస్థితి మున్నగు అవసరవిషయాలగూర్చి చర్చింపబడును. సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థన.

4-4-44 } బెజెవాడ రెంగారెడ్డి,
సూ. పేట } ఉ. రాజగోపాలరెడ్డి,
అధ్యక్ష. కార్యదర్శులు.


## సర్వేయర్లు కావాలి *

నెల్లూరుజిల్లాలోని పింజమూరు, నందిగుంట గ్రామముల సర్వేచేయుటకు గవర్నమెంటు సర్వేపార్టీ అనుభవమున్న సర్వేయర్లు క్రింది చిరునామాకు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

సుందేటి సత్యనారాయణ,
బి. ఏ, బి. ఎల్, వకీలు,
తెలవాడ.

## నిరాశ జెందకండి

దుష్పాంగత్వమున హస్తప్రయోగముచే వీర్యపటుత్వమును గోల్పోయిన నిరాశాజీవులకు కల్పతరువు. వెంటనే వ్రాసి తెలిసికొనుడు.

డా॥ టి. రామచంద్రరావు,
మరిదాల పాలెం, ఒంగోలు.

పట్టువస్త్రాలకు ఉనికిపట్టు

శ్రీ

దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు : : నెల్లూరు

## అర్శ - అరి తైలం

మూలవ్యాధిని భగందరములను నిశ్చయముగ బాగు చేయును ఆపరేషన్ అవసరములేదు. వేనకువేలు యీ తైలమువాడి వ్యాధినొందియున్నారు. ఒకపరి ఉపయోగించి చూడండి.

హోల్‌సేలంటు,
బి. యస్. రంజన్ అండ్ కో.,
పో. బా. 1223, మద్రాసు.

స్టాకిస్టు: స. విద్యారావు అండ్ సన్స్, నెల్లూరు.


చక్కెరదొంగాలకు కాకితం యివ్వడు! సే 1 కి 0-0-4 లు వసూలు చేస్తున్నారు. 0-0-1 మాత్రమే వసూలు చేయవలెనని బోర్డు Ref No. 8910-C/48 27-11-43 పత్రిక్కు సన్నది. అధికారులు గమనించవలెను.

## పిహాపులవద్ద కట్టెల సప్లయి

నెల్లూరుజిల్లా కలెక్టరుగారు ధరలు నిర్ణయించారు

మార్చినెలనుంచి జూనునెలవరకు అంటే నాల్గు మాసాలకు ఈక్రింది పంచాయితీ ఫారెస్టు కూపులు, గవర్మెంటు కూపులు. యీ దిగువ పేర్కొన బడినట్లు ప్రతినెల మొదటివారములోగా కట్టెలు కొట్టి నరుకుతుండాలి. వాటిని నెల్లూరు, ఆత్మకూరు, రాపూరు తహసీలుదారుల చీటిపొందిన వ్యక్తులకు మాత్రమే కలెక్టరుగారు నిర్ణయించిన ధరకు మాత్రం (నెల్లూరు టౌను వినియోగార్థం) విక్రయించాలి. ధరలుగూడ యిక్కడ సూచిస్తున్నాం.

| కూపు వివరం. | నెల 1 కి సప్లయిచేయవలసిన కట్టెలు (టన్నులు) | కూపుదగ్గర తోలుకరం టన్ను 1 కి |
|---|---|---|
| పంచాయితీ కూపులు. | | |
| మతపూరు (20) | 65 | ప్రీ |
| చిరదవోలు (27) | 45 | టిం |
| వల్లపూరి (80) | 40 | |
| పొదలకూరు (25) | 65 | ధ |
| అమంచర్ల 23 c & 24 c | 20 | ర |
| సౌత్ మోపూరు (14 B) | 10 | |
| కమపూరు పెద్ద (10 B) | 5 | లు |
| దొంతాలి (26 A) | 17 | |
| కొండ్లపూడి (24 A) | 16 | రా |
| కన్నమూరు (28) | 4 | |
| .. (29) | 10 | లే |
| సర్వేపల్లి (22) | 28 | దు |
| డిపార్టుమెంటల్ కూపులు (ప్రైవేటుసంబంధ సప్లయి) | | |
| పెనుబర్తి (8) | 88 | 5 రూ. |
| పెరమకొండ (9) | 51 | 5 .. |
| ఆపురమిట్టకొండ (7) | 104 | 5 .. |
| పల్లకొండ (3) | 66 | 5 .. |
| చిపినాడి (8) | 115 | 5 .. |
| కలువాయి (3) | 57 | $4\frac{3}{4}$ .. |
| సోమశిల (8) | 101 | 4 .. |
| కలువాయి (8) | 134 | 4 .. |
| వెంకటకోన నార్తు (10) | 142 | 4 .. |
| .. సౌతు (11) | 200 | $4\frac{1}{2}$ .. |
| గోనుపల్లి (8) | 94 | 4 .. |

మార్చినెలలో మాత్రమే

ఇదిగాక 1944 మార్చినెలలో ఈ దిగువ వుదహరించిన రీతిగా డిపార్టు మెంటల్ కూపులు కట్టెలు తయారుచేయవలసియుండినది. వాటి తాలూకు కొంత వుంటే—వాటికి యీ క్రింది ధరలు అన్వయిస్తాయి.

| | | |
|---|---|---|
| పెనుబర్తి (7) | 90 ట | 5 రూ. |
| పెరమకొండ (8) | 66 | 5 |
| ఆపురమిట్టకొండ (6) | 126 | 5 |
| పల్లకొండ (2) | 32 | 5 |
| చిపినాడి (7) | 140 | 5 |
| కలువాయి (2) | 54 | 4 |
| సోమశిల (7) | 114 | 4 |
| (తెలియదు) (7) | 112 | 6 |
| వెంకటకోన నార్తు (10) | 98 | 4-8-0 |
| .. సౌత్ (7) | 268 | 4 |
| గోనుపల్లి (7) | 74 | 4 |

కోర్టు. యిన్కంటాక్సు డిపార్టుమెంటులలో సబ్ యినస్పెక్టరు హోదాగలవారు. సేల్సుటాక్సు డిపార్టు మెంటులో అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసరు హోదాగలవారు. రివిన్యూ డిపార్టుమెంటులో రివిన్యూ యినస్పెక్టరు హోదాగలవారు. గ్రామాధికారులు, వారిపైవారు హోదాగలవారు, తమ తమ ఏరియాలలో కట్టెల డిపోల (కూపుల సహా)లోనికివెళ్లి స్టాకులు తనిఖీచేయవచ్చు. స్టాకులు స్వాధీనం చేసుకొనవచ్చు కోర్టులో యీలక్షరు క్రిందనేరం రుజువుచేసి స్టాకులు వారికి యివ్వబడవు. ——

పెనుబోలు వెంకట్రామరెడ్డి తల్లిమరణం

రెడ్డిగారి తల్లి పేరమ్మగారు చాలకాలంగా జబ్బుగా నుండి 3-4-44 తేదిన స్వర్గస్థురాలయినది. ఆమెగారి ఉత్తరక్రియలు యీనెల 13, 14, 15 తేదులలో జరుగును. రెడ్డిగారికి మా ఓదార్పులు.

—పౌరుడు.

## పల్లెటూళ్లు

### ఇందుకూరుపేట మశూచికం

ఈమె మా వూళ్లోగూడా కొంచెం పొడచూపింది. బుడంవారి బంధ్రిగలో తన తడాకా చూపిస్తున్నది. మంది మార్బలంతో. సాయుధసంపత్తితో. ఓ హెల్తు డేమురా రావయ్యా!

—హా. వి. సం. కొవ్వూరు.

### మా హెచ్చరిక—

హెల్తువారిదగ్గర మందులూ, మాకులూ ఏమీ లేవు. లేకపోతే టీకాలుమాత్రం వేస్తున్నారు. టీకావల్ల యితరులకు వ్యాపించదంటారు వారు. అదెంతవరకు నిజమో చెప్పలేము. కాని మేము యిదివరకు ప్రకటించిన కాకరాకులపసరు మందు అద్భుతంగా పనిచేస్తుంది. నూటికి 99 కేసులు గుణమిచ్చిన నిదర్శనాలున్నవి. కావున దాన్ని ఉపయోగించవలెను.

(—ఇ. రై. సంవాదకుడు.)

### వెంకటగిరి వహాంసం

మా గ్రామమధ్యలో మత్స్య మాంసాదుల మార్కెటొకటి వున్నది. అక్కడకు పోయినచో యిక జన్మజన్మాదికి ఆ వస్తువులమీద రోత పుడుతుంది. అబ్బా! పరమచండాలమైన గబ్బు.

ఈవిషయం గత సం లో. ప్రెసిడెంటుగారి వాదవ్యములకు మనిమిజేసుకుంటే దాన్ని ఎత్తివేసి. వెనక ఆ ప్రదేశాల కామందులకే ఆదేదరకు యిస్తామన్నారు. ఆప్రకారం టాంటాం గూడా కొట్టారు.

కాని అరాజ్యం ఆక్రమించింది. కొత్తప్రభుత్వం వచ్చింది. మా వూళ్లో 'కొన్నాళ్ల వెన్నెల-కొన్నాళ్ల చీకటి' మామూలేలెండి. ఆ కథ అట్లావుంచండి. పోతే ఇప్పుడొచ్చిన మహమ్మేరు సమానాధికులైన ప్రెసిడెంటుగారినడిగితే వెలిగొండమాదిరి పలకనంటున్నారు.

హెల్తుశాఖ అనేది ఒకటున్నదిగదా! వారైనా ఆ మార్కెటును ఆరోగ్యంగా ఎందుకు వుంచకూడదు? ఆ మురికినీళ్ళనుగూడ ఎత్తిపోయరండి అదేం ఖర్మమోకాని. హెల్తు యినస్పెక్టరుగారూ! తమ కాళ్లకళ్ల ఆ ప్రక్కకు మర్లిస్తురా మీకుపుణ్యముంటుంది.

—పౌరుడు.

కీర్తిశేషులైన

### ఏనుగ రాఘవరెడ్డిగారు

B. A. B. L.

వీరు నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం వాస్తవ్యులు. 1884 సంవత్సరం జూలైలో వీరి జననం. నిష్కళంకమైన బ్రహ్మచారులు. ఒకమారు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగనుండి చక్కగ పరిపాలించిరి. బాల్యమునుండియు మితభాషులు, నిరాడంబరులు, త్యాగశీలురు, నిర్భయులు, ధీరులు, క్షాత్రవంతులు, స్వతంత్రులు, దయార్ద్రహృదయులు, గౌరవాపేక్షగలవారు. నిక్కసపీయులు వృథాగాత్రులు - ముఖస్తుతన ములు లేనివారు. సునిశితబుద్ధి. అర్జునగరి సింహపురి న్యాయవాద ప్రముఖులలో నొకరు. పదిరోజుల క్రిందట కోర్టులో కేసు జరుపుచుండగ జబ్బుచేసి మద్రాసుకు వచ్చిరి. ఘనవైద్యులు చికిత్సచేసియు నెమ్మదించక 28-2-44 పది ఘంటలమీద పరమ సాధ్వియగు దయార్ద్రహృదయురాలగు తల్లిని తోబుట్టువులను విడచి పరలోకగతులైరి. క్లబ్బులు నాటకములు మొదలగువాటి పైపు తలత్రిప్పక తన కక్షిదారుల శ్రేయముకై న్యాయాధిపతులకు పెరుపక, అల్పుల దగ్గరకుచేర్చక, అహోరాత్రములు శ్రమపడి వచ్చి ఉక్కువంటి దేహము శిథిలముచేసుకొనిరి. వీరు దురదృష్టవంతులు, అదృష్టవంతులైయుండిన అవతార పురుషుడుగ చేయబడియుండును. నెల్లూరు జిల్లాలో సేవనెరిగిన అనేకమంది కులస్థుల పురుషులలో ఇద్దరు పూజనీయులలో వీరొకరని నా అభిప్రాయము. దైవము వీరి ఆత్మకు శాంతినిచ్చుగాక.

28-2-44 } — వాకాటి వీరరాఘవరెడ్డి.
మద్రాసు. }

## సి ని మా ★★★

### మంగమ్మ శతదినోత్సవం

'మంగమ్మ శపథం' ఆంధ్రలోకంలో విజయ డంకా మ్రోగించిందనడానికి ఆంధ్రదేశ నడిగడ్డ బెజవాడలో జరిగిన శతదిన ప్రదర్శనోత్సవ మంగళపూజా విధానమే సాక్షి.

అది 25 తేదీ తెనుగు ఉగాది పుణ్యదిన సాయంకాల పవిత్రముహూర్తం. ఆ మంగళఘటియల్లో డి.టి.యస్.సోమశేఖర్‌గారిసతీమణి అధ్యక్షతక్రింద సభ. చిత్రరాజాన్ని శతాహము దాకవిక్రమముతో ప్రదర్శింపించుటలో పైపుణ్యంజూపిన 'మారుతి' ప్రొప్రయిటరు శ్రీనివాసరావుగారికి జెమినీవారి రజతపాత్రా బహూకరణం.

విశాలాపటిగల కళాప్రపంచంలో తమిళ చిత్రానికి ఆంధ్రమాత్య దీవనానువర్తా శతదానగిన ఆ మధుర దృశ్యం ఏ కళారసహృదయాన్ని ద్రవింపచేయదు?

పిమ్మట కమ్మని నేటి విందులో విలీనమైన పరవశసమయమున 'మంగమ్మ' ప్రదర్శనానుముహూర్తమొదటికి ఘంటానినాదంతో వెల్లవిరిస్తె వెండితెరపైకి లంఘించుటతో యీ కార్యక్రమం పరిసమాప్తమైంది.

—ప్రో.

### రానున్న తెనుగు చిత్రాలు

రాసిద్ధార్:—షూటింగ్ ప్రారంభోత్సవం గతనెల 7 తేదిన. ఈమహోత్సవ ఉపక్రమణిక వైశ్యశ్రేష్టులు ముత్తా వెంకట సుబ్బారావు న్యాయమూర్తులవారి చేతిగుండా. కావున దీనికి ధనతారకమున్నదని 'హారావిలాస్' ఉవాచ—భానుమతి, కమలాకోట్నిస్, కాకినాడ రాజరత్నం గారల 'దారంపేర్'వంటి కమ్మని సంగీతంలో మనం యీదులాడుతామనీగూడ వైవజ్జాని మాట. ఈమాటు నాయకునిపాత్ర, నారాయణరావు ధరిస్తాడట. నటలోకమంతా సమర్థతాశోభితమే. చిత్రము ఉపజ్ఞతా విలసితమై విజయయాత్రచేయు గాక యని మిత్రవాంఛ—

వర్షసీమ:—వాహిని వారంటే కళావిద్యలంటి పేరు. పూర్వజన్మ సంస్కారం గలవారి పంతానం అన్నదా ఎట్లుండును? రామనాథ సోముడాదాలలో ఏమున్నదండి? "క్రియాసిద్ధిస్సత్వే భవతిమహతాం నోపకరణే" అన్నారుగా—

భీష్మ:—ఇది చిత్ర శ్రీ నారాయణమూర్తిగారి నిర్మాణం. వీరిది ధనహస్తం. వీరి ప్రదరుగారిది ఆశరాలా దగ్గరహస్తమంటుంది రామాగ్రహముచెందువట్లో! చిత్రం మాత్రం మ్యూనికంపనీవారిచే నిర్మితమైన లోటనపం పిక్చర్సువారి స్టుడియోలోనే తయారౌతుందంటుండగానే కృష్ణవేణి మీకు స్వప్నములో సాక్షాత్కరిస్తుందేమో? ఆ కృష్ణవేణి ధర్మనమేగాదు, ఆవేశగానీ పాటలోను మేనేజరు వద్యసంగూడ ఉందనీ, ఆపొట్టదంటు కవిత్వవు రుచిగూడా చూపుతుందనీ మీకు హామీయిస్తున్నాను మీర్జానాథ ఒమేండారు సాకిగా.


## మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, బాటిలు, ఎంతకాలాన్నుంచివున్నా. ఏ వదస్థలుంలో నున్నా, ఆపరేషన్ లేకనే శాశ్వతంగా నెమ్మది చేయబడును.

డాక్టరు: ధనంజయనాయుడు.

శిఖరంవారిపేట. నెల్లూరు.

## కామ్రేడ్ వెంగమ్మ

### ఐదంకముల నాటకము.

ఇది లోకీముఠా దొంగతిండారాన్ని దుడుమాడించే నాటకరాజం. ఇది ఒక్క మాసములోపలలో అమ్ముడు మీ కరకమలములను నలంకరించ గలదు. ప్రతులు మిక్కిలి తక్కువగా తీయుచున్నాము.

త్వరపడి నేడే యీదిగువ అడ్రసుకు మీ మీ ఆర్డర్లను పంపగోరుచున్నాము.

వెల 1—0—0. పోస్టేజి ప్రత్యేకము.

యర్లపల్లి కోటయ్య,

ఈమని పోస్టు. : : తెనాలితాలూకా.

## ఆంధ్రజాతీయ పశువైద్య కళాశాల

తెనాలి — గుంటూరుజిల్లా.

మా కళాశాల అధ్యాపకత్వ ప్రయినింగవ్వదలంచువారు ఏప్రియల్ 16వ తేదీ లోపుగా దరఖాస్తులు పంపుకొనండి. ప్రతి గ్రామానికి ఆయుర్వేద పశువైద్య మవశ్యంఅవసరమని గ్రహించండి. ఒక్క సంవత్సరమే ట్రైనింగు.

ఇట్లు

డాక్టర్: వేజళ్ల శ్రీరాములు, ప్రిన్సిపాల్.

నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరాగారి

దంతములు కట్టు ఆసుపత్రి.



కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాగాని. పూర్తిసెట్టుగాగాని కట్టబడును. పండ్లు కట్టుటమేగాకుండ దంతవ్యాధులకు చికిత్సగూడ చేయబడును. చెడిపోయిన పండ్లు నొప్పిలేకనే సులభముగా తీసివేయబడును.

డా॥ యం. కె. కోరా, ట్రంకురోడ్డు, నెల్లూరు.

## నెల్లూరు టవునులో

230 అంకణాల స్థలం అమ్మకం.

చందాయరపురంలో. గ్రెయిన్ వర్కేహింగ్ ఆఫీసుకు పడమరగా— ఎంపైరుహోటలు — మొగళ్లపల్లివారి సత్రానికి మధ్యగా — రోడ్డుకు పడమర 230. అంకణాల ఖాళీస్థలం విక్రయించబడును.

వివరాలకు:—

పునుగు వెంకటసుబ్బారావు.

వకీలు — దండిగుంట.

ఇనమడుగు పోస్టు, నెల్లూరు.


Printer, Publisher, & Editor; N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St., Nellore (S. I.)